AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

Cir.No.05/2023/SP/TS Date: 29-01-2023

ఆత్మీయ జిల్లా మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు
ప్రేమపూర్వక సాయిరాం.

స్వామివారు ప్రశాంతినిలయంతో బాటు, తమ అనంత దయతో మానవాళికి ప్రసాదించిన అద్భుత ఆధ్యాత్మిక కేంద్రములో సత్యం, శివం, సుందరం ప్రధానమైనవి.

మన భాగ్యవశమున మన రాష్ట్ర రాజధాని భాగ్యనగరమున (హైదరాబాద్) పరమ పవిత్ర శివం మందిరాన్ని 4 ఏప్రిల్ 1973 న శ్రీవారు ప్రారంభించి, 50 వసంతములు పూర్తి చేసుకోబోతున్న శుభ తరుణంలో స్వర్ణోత్సవములలో భాగంగా 5 ఫిబ్రవరి 2023, మాఘపౌర్ణమి ఉదయం 8 గంటల నుండి తెలంగాణ రాష్ట్ర శ్రీ సత్యసాయి సేవా సంస్థల ద్వారా భజన సప్తాహం ( 7 రోజుల అఖండ నామస్మరణ) నిర్వహించుకుంటాం.

శివం నా హృదయం అని స్వామి వారు ప్రవచించిన పరమ పవిత్రమైన ప్రాంగణంలో తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి సమితి, భజన మండలిల నుండి భక్తులు ప్రేమను, ఐక్యతను చాటుతూ పాల్గొనే బృహత్తర కార్యక్రమంలో అందరం ఆనందంగా భాగస్వాములమై శ్రీవారి కృపకు పాత్రులమవుదాం.

ఇట్టి కార్యక్రమములో ఇతర జిల్లాల నుండి వచ్చి పాల్గొనువారు వసతి మరియు భోజన సదుపాయముల గురించి హైదరాబాదు జిల్లా అధ్యక్షులు శ్రీ ఏ.మల్లేశ్వర రావు (9246505771) గారికి వివరములు ( మీ ప్రాంతము మరియు ఎంతమంది పాల్గొంటున్నది) తెలియపరచగలరు.

గమనిక: దీనితోపాటు ప్రణాళిక జతజేయడమైనది.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు